# నామినేషన్ కేంద్రాల వద్ద కింది సూచనలు పాటించాలి

జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు




**అలంపూర్ జనవరి 28 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి మొదలు కానున్న సందర్భంగా జోగుళాంబ గద్వాల జిల్లాలోని మున్సిపాలిటీల నామినేషన్ ల వద్ద క్రింది సూచనలు తప్పని సరిగా పాటించాలని జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు. నామినేషన్ సెంటర్ వద్ద 100 మీటర్ల దూరం లో 163 బి ఎన్ ఎస్ ఎస్ ( 144 సెక్షన్) అమలులో ఉంటుంది. కావున ప్రజలు గుమ్మిగుడవద్దని ఎస్పీ తెలిపారు.??నామినేషన్ కేంద్రానికి అభ్యర్థి + ఒకటి లేదా రెండు మంది ప్రతిపాదకులు మాత్రమే అనుమతించబడతారు.??నామినేషన్ కేంద్రంలో శాంతి భద్రతలు పాటించాలి, నినాదాలు, ప్రచారం నిషేధం.??అభ్యర్థి గుర్తింపు కోసం ఆధార్ / ఓటర్ ఐడి వంటి గుర్తింపు పత్రాలు తీసుకురావాలి.??నామినేషన్ కేంద్రం బయట ఎన్నికల ప్రచారం పూర్తిగా నిషేధం.??నామినేషన్ కేంద్రం పరిసరాల్లో నినాదాలు, లౌడ్ స్పీకర్లు, బ్యాండ్లు వాడకూడదు.??అభ్యర్థితో పాటు పరిమిత సంఖ్యలోనే అనుచరులు రావాలి.??కేంద్రం బయట బ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేయరాదు.??ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలి.??గుంపులుగా చేరడం, గందరగోళం సృష్టించడం నిషేధం.??ఎన్నికల అధికారుల, పోలీసుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి.??కేంద్రం పరిసరాల్లో మద్యం సేవించడం లేదా పంపిణీ చేయడం నిషేధం.??ఇతర అభ్యర్థులను బెదిరించడం, అడ్డుకోవడం వంటి అనైతిక చర్యలు చేయరాదు.??ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించకూడదు.??గద్వాల, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్ పట్టణలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉన్నదున ర్యాలీలు, ఇతర కార్యక్రమాలు చేయాలనుకొంటే సంబందిత అధికారుల వద్ద పర్మిషన్ తీసుకోవాలి.??నామినేషన్ ప్రక్రియకు అంతరాయం కలిగించే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం చేయరాదు.??ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది.??ప్రజలందరూ శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పారామెడికల్ హెల్త్ సిబ్బందికి అందరికి హెపటైటిస్ బి వాక్సిన్



**గద్వాల జనవరి 28 (వుదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా పాత డీఎంహెచ్ఓ ఆఫీస్ నందు బుధవారం పారా మెడికల్ స్టాఫ్ అందరు హెపటైటిస్ బి వాక్సిన్ వేయించుకోవాలని, డిప్యూటీ డిఎంహెచ్వో, డిస్టిక్ ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప తెలిపారు. బుధవారం ఎం సి హెచ్ సెంటర్ నందు వ్యాక్సిన్ని లాంచ్ చేశారు. అనంతరం సిబ్బంది అందరికీ వ్యాక్సిన్ వేయించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నవారు జిల్లాలో ఉన్నవారు అందరూ కూడా మూడు డోసులు వ్యాక్సిన్ వేయించుకోవాలని, 1వ డోస్ జనవరి నెలలో, రెండవ డోసు ఫిబ్రవరి నెలలో, మూడవ డోసు బూస్టర్ జూన్ 2026 లో వేసుకోవాలని తెలిపారు. ఈ వ్యాక్సిన్ 1.0..ఎమ్ ఎల్ ఏంట్రా మస్కులర్ లెఫ్ట్ అప్పర్ ఆర్మ్ వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ అస్గార్ అలీ, డిస్టిక్ వ్యాక్సిన్ మేనేజర్ నరేంద్రబాబు, జిల్లా డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఏ ఎస్ ఓ తిరుమలేష్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న, డిడియం రామాంజనేయులు, సెంటర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ బరిలో బహుజన సమాజ్ పార్టీ

## అన్ని వార్డుల్లో పోటీ చేస్తాం మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్




**మంథని, జనవరి 28 వుదయం ప్రతినిధి**

మంథని మున్సిపల్ ఎన్నికల బరిలో బీఎస్పీ పార్టీ ఉంటుందని మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ స్పష్టం చేశారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో బీ.ఎస్.పి పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెహన్జి మాయావతి, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల నుండి పోటీ చేస్తున్నామని ఆయన వివరించారు. త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. పార్టీల్లో కొనసాగుతున్న సీనియర్లకు అవకాశం కల్పిస్తామని, కచ్చితంగా మంథని మున్సిపల్ ఎన్నికల్లో బీ.ఎస్.పి విజయం సాధించడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. బహుజనులకు అధికారం రావాలంటే బీఎస్పీ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. బహుజనల తరఫున పోరాటం చేసే ఏకైక పార్టీ బీఎస్పీ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. సామాజిక న్యాయం జరగాలంటే బీఎస్పీ అభ్యర్థులను ఆశీర్వదించి మున్సిపల్ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు, రామగిరి మండల అధ్యక్షుడు రేణికుంట్ల మల్లేష్, మంథని నియోజకవర్గ కార్యదర్శి కోటపర్తి చంద్రశేఖర్, రామగిరి మండల ఉపాధ్యక్షుడు సదానందం, బీఎస్పీ జిల్లా ఇన్చార్జి పేగ నరేష్, నాయకులు సుదర్శన్, ఐదవ వార్డ్ అభ్యర్థి దాసరి కుమార్, రెండవవాడు అభ్యర్థి నూకల అరుణ్ , తదితరులు పాల్గొన్నారు.

# పీఠం కోసం గద్వాల్ లో నిశ్శబ్ద యుద్ధం

## మూడు సామాజిక వర్గాల మధ్య హోరాహోరీనోటిఫికేషన్ విడుదలతో వేడెక్కిన ప్రచారంవ్యూహాలు-ఎత్తుగడలు-చాపకింద నీరులప్రజల తీర్పే తుది గమ్యం

**గద్వాల, జనవరి 28 (వుదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకునే లక్ష్యంతో మూడు ప్రధాన పార్టీలు రంగంలోకి దిగడంతో పట్టణమంతా నిశ్శబ్ద యుద్ధ వాతావరణం నెలకొంది. మూడు బలమైన సామాజిక వర్గాల మధ్య రాజకీయ పోరు నువ్వా నేనా అన్నట్టుగా సాగుతుండటంతో ఫలితం ఏ వైపు మొగ్గుతుందన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఒక సామాజిక వర్గానికి బిజెపి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి చైర్పర్సన్ అభ్యర్థిని బరిలో దించగా, మరో సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి పోటీకి సిద్ధమైంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందని సమాచారంతో పార్టీలన్నీ ప్రచారాన్ని ముమ్మరం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వార్డు కౌన్సిలర్లు, రిజర్వేషన్లు, అభ్యర్థుల బలాబలాలపై పార్టీల్లో అంతర్గతంగా



విస్తృత చర్చలు కొనసాగుతున్నాయి. ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ, అధికార పార్టీ అభ్యర్థులను ఎలాగైనా ఓడించాలనే పట్టుదలతో సామాజిక వర్గాల పెద్దలతో సంప్రదింపులు జరుపుతూ, ఆచితూచి అడుగులు వేస్తోంది. మరోవైపు అధికార పార్టీగా కాంగ్రెస్, ప్రభుత్వంలో ఉన్న బలం, అన్ని హంగులు, సోషల్ మీడియా ప్రచారాన్ని ఆయుధంగా చేసుకుని గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టి, కౌన్సిలర్లు-- వార్డు సభ్యుల గెలుపుపై దృష్టి సారించింది. ఇప్పటికే గద్వాల పట్టణంలో ఎక్కడ చూసినా మున్సిపాలిటీ పీఠం చర్చే ప్రధానంగా మారింది. అధికార పార్టీకి ప్రజలు మరో అవకాశం ఇస్తారా, లేక ప్రతిపక్షానికి పీఠం కట్టబెడతారా అన్న ఉత్కంఠ కొనసాగుతోంది. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు చాపకింద నీరుల ఎత్తుగడలు ముమ్మరమయ్యాయి.

చివరకు ప్రజల మనసు ఎవరి వైపు మొగ్గుతుందో, గద్వాల మున్సిపాలిటీ పీఠం ఎవరి కైవసం అవుతుందో వేచి చూడాల్సిందే.

# సొంత ఊరిలోనే పింఛన్ పంపిణీ కార్యక్రమం విజయవంతం

## కొండాపురం గ్రామంలో వృధులు వికలాంగులు వితంతువుల కల ఈనాటికీ నెరవేరింది

**గద్వాల జనవరి 28 (వుదయం ప్రతినిధి**

)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలంలోని కొండాపురం గ్రామాభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుండే మా సర్పంచ్ ఎస్ పవన్ కుమార్ చొరవతో సొంత ఊరిలోనే పింఛన్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది ఈ కార్యక్రమంలో వృద్ధులు వికలాంగులు వితంతువులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తమ కల నెరవేరింది దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడాల్సిన అవసరం లేకుండా కొండాపురం గ్రామంలోనే పింఛన్ అందుకోవడం వల్ల లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.సామాన్య



ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారి గౌరవాన్ని కాపాడేలా తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా అభినందనీయం. ప్రజల సర్పంచ్‌గా మా సర్పంచ్ మరోసారి తన సేవాభావాన్ని నిరూపించారు అదేవిధంగా బుధవారం రోజు వారందరికీ ఫించన్ అందచేశారు ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ ఎంపిటిసి శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి పద్మా రెడ్డి సోమిరెడ్డి వాగిలీ రంగస్వామి రాజశేఖర్ ప్రసాద్ నాగరాజు మహిళలు వృధులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబుకు అయ్యప్ప స్వామి ప్రసాదం అందచేత

జయశంకర్ భూపాలపల్లి జనవరి 28(వుదయం జిల్లా ప్రతినిధి):ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభవ్యవహారాల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేసినట్లు చంద్రుపల్లి గ్రామ సర్పంచ్ గుర్సింగ బాపు, యూత్ కాంగ్రెస్ నాయకుడు కొండగొర్ల సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు



కాటారం మండలం ధన్వాడ గ్రామంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సమ్మక్క సారక్క జాతర మహోత్సవం




**కరీంనగర్, జనవరి28 (వుదయం ప్రతినిధి):**

సమ్మక్క సారక్క జాతర మహోత్సవం తెలంగాణలో అతిపెద్ద గిరిజన పండుగని, కుంభమేళా తలపించే విధంగా ఈ మహోత్సవాన్ని మేడారంతోపాటు ఇతర ప్రాంతాల్లో సైతం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జాతర మహోత్సవం ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయంగా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మక్క - సారక్క చిత్రపటాలకు పూజ కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారంలో నిర్వహించే ఈ జాతరకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని మరియు 2014లో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందని రెండేళ్ల ఒకసారి నిర్వహించుకునే ఈ పండుగ మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్గడ్, ఒరిస్సా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటారని చెప్పారు. నాలుగు రోజులపాటు ఉత్సవంలా కొనసాగే ఈ జాతర తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్తుందని గుర్తు చేశారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క - సారక్క వీరోచిత పోరాటం చేశారని, ప్రజలకు అన్యాయంపై పోరాటం చేశారని గుర్తు చేస్తూ సమ్మక్క సారక్కలను ఆరాధించిన వారికి విజయాలు కలుగుతాయని వారు చెప్పారు. ఈ జాతర మహోత్సవంలో సాంప్రదాయబద్ధంగా బెల్లం నైవేద్యంగా సమర్పించడం ఒక గొప్ప ఆనావాయితి అని తెలుపుతూ 900 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి ఈ జాతర నేటికి తరగని ఉత్సాహంతో నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. ప్రజలందరూ ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రేమ ఆప్యాయలతో నిర్వహించుకుని అభివృద్ధికి పాటుపడాలని వారు చెప్పారు. ప్రజలందరికీ మేడారం సమ్మక్క సారక్క జాతర మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల సందర్భంగా ప్రాంగణాన్ని సంప్రదాయబద్ధంగా అలంకరించి సుమారు వందమంది విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణం రెట్టింపు చేశారు. వేడుకలను భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సమ్మక్క సారక్క వైభవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పైసా ఖర్చు లేకుండా సమ్మక్క సారలమ్మల దర్శనం సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 28(వుదయం జిల్లా ప్రతినిధి):**



ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన మేడారం సమ్మక్క-సారలమ్మల గిరిజన జాతరకు వెళ్లే భక్తులకు పైసా ఖర్చు లేకుండా దర్శనం చేసుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని దానిలో భాగంగానే టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహాలక్ష్మి బస్సులు ఏర్పాటు చేసినట్టు మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ అన్నారు బుధవారం భూపాలపల్లి టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ నుండి బస్సులను ఏర్పాటు చేసే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి మేడారం వెళ్లే బస్సు సర్వీ సులను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ మేడారం సమ్మక్కసారలమ్మజాతరకు వెళ్లే భక్తులు బస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు దర్శనానికి వెళ్లే భక్తులకు పైసా ఖర్చు లేకుండా మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది అని తెలిపారు మహదేవపూర్ నుంచి వెళ్ళే భక్తులు అధిక సంఖ్యలో ఈ అవకానికి సద్వినియోగం చేసుకొని మేడారం సమ్మక్క సారలమ్మ దీవెలను పొందగలరని అలాగే దర్శన అనంతరం క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకునే విధంగా సమ్మక్క సారలమ్మ తల్లుల చల్లని చూపు ప్రజలపై ఉండాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పడాల రాజమౌళి, ముహమ్మద్ భీన్ అలీ, గడ్డం వెంకటేశ్వరస్వామి, నల్లభూగ సమ్మయ్య, రాములు,టీ ఎస్ ఆర్ టీ సి సిబ్బంది బి ఎస్ రెడ్డి,నయీం,బాలు, స్వామి, రవిందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 2లక్షల 50వేల ఎల్ఓసి పత్రం అందజేత



జయశంకర్ భూపాలపల్లి జనవరి 28(వుదయం జిల్లా ప్రతినిధి): బాధిత కుటుంబానికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి పత్రాన్ని అందజేసినట్లు రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.మంథని నియోజకవర్గ మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ బాధితునికి 2,50,000 వేల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగిందని తెలిపారు చికిత్స కోసం నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# బీసీ ఫలాలను అనుభవించే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని విన్నపం

జయశంకర్ భూపాలపల్లి జనవరి 28(వుదయం జిల్లా ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీసీ లకు అన్యాయం జరుగుతుందని బీసీ ఫలాలను అనుభవించే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ కు విన్నవించినట్లు బీజేపీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్,బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్సరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు అదే క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో బీసీ లకు జరుగుతున్న అన్యాయం పై విన్నవించడం జరిగిందని అక్రమ మార్గంలో బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు పొంది స్థానిక



ఎన్నికలలో పోటీ చేసి బీసీ ఫలాలను అనుభవించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు దీనిపై జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు అని ప్రకటనలో వెల్లడించారు

# సీనియర్ జర్నలిస్ట్ గోగుల జగదీశ్వర్ మృతి సాహితీ సాంస్కృతిక రంగానికి తీరని లోటు

జయశంకర్ భూపాలపల్లి జనవరి 28(వుదయం జిల్లా ప్రతినిధి):సీనియర్ జర్నలిస్ట్ గోగుల జగదీశ్వర్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అభిమానులు కన్నీటితో నివాళులర్పించారు. ఆయన ఆకస్మిక మరణం సాహితీ, సాంస్కృతిక రంగానికి తీరని లోటని టీయూడబ్ల్యూజే (ఐజేయు) భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ తెలిపారు కరీంనగర్ జిల్లా శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గోగుల జగదీశ్వర్, సుమారు 45 సంవత్సరాల క్రితం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో స్థిర నివాసం ఏర్పరచుకొని, మొగుళ్లపల్లి మండలంలో తొలి పాత్రికేయునిగా గుర్తింపు పొందారు. ఆంధ్రప్రభ సంస్థలో దాదాపు 40 సంవత్సరాలు నిరంతరంగా సేవలందించి, తన కలం ద్వారా సమాజంలో మార్పు కోసం చేసిన పోరాటం మరువలేనిదని పేర్కొన్నారు.



టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ పట్ల ఆయన చూపిన అంకితభావ సేవలను గుర్తు చేసుకుంటూ, త్వరలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సంతాప సభ నిర్వహించి నివాళులర్పించనున్నట్లు క్యాతం సతీష్ కుమార్ తెలిపారు.ఈ అంత్యక్రియల్లో వరంగల్ ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్ మెండు రవీందర్, నల్గొండ జిల్లా సాక్షి స్టాఫ్ రిపోర్టర్ చింతకింది గణేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర నాయకులు ఓల్లాల వెంకటరమణ, సీనియర్ జర్నలిస్టులు వేముల సదానందం, రాళ్లబండి శ్రీనివాస్, కేతరాజు రమేష్, సారయ్య,వేముల మహేందర్, ఆంధ్రప్రభ విలేఖరి యాంసాని రాజు, సాక్షి విలేఖరి రమేష్, ఈనాడు విలేఖరి తోకల వేణు, చిట్యాల ఈనాడు విలేఖరి సిహెచ్ శ్రీనివాస్, పరకాల మరియు భూపాలపల్లి జిల్లా పాత్రికేయులు పాల్గొని నివాళులర్పించారు.

# మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష సమావేశం...

**భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



జగిత్యాల జనవరి 28 (వుదయం ప్రతినిధి) రాయికల్లో మున్సిపాలిటీ ఎన్నికల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాయికల్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ లతో కలిసి పాల్గొని ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం దిశగా తీసుకెళ్ళేందుకు కార్యకర్తలందరూ సమైక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రత్య నాయకుడు కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు బీజేపీ వైపే మొగ్గు...

**మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ స్థానాలను కైవసం చేసుకుంటాం...**

**మెట్ పల్లిలో బీజేపీలో భారీ చేరికలు**



మెట్ పల్లి జనవరి 28 (వుదయం విలేఖరి) భారతీయ జనతా పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి చైర్మన్ స్థానాలను కైవసం చేసుకుంటామని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు మెట్ పల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన రెండవ వార్డు కు చెందిన యామ రాధ ఏడో వార్డుకు చెందిన ధర్మపురి స్వరూప ఇల్లెందుల లత 16వ వార్డుకు చెందిన అరిసె వనజ మరి కొంత మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలో చేరగా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నాయకులు బీజేపీలో చేరుతున్నారని తెలిపారు ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో తమ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని పేర్కొన్నారు మున్సిపల్ లో బీజేపీ జెండాను ఎగరేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు బొడ్ల రమేష్ పార్టీ కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రముఖ న్యాయవాది ఏలేటి నరేందర్ రెడ్డి 8వ వార్డు ఇంచార్జీ తల్లోజీ భాస్కర్ నాయకులు మిట్టపల్లి కృష్ణ మూర్తి వడ్డేపల్లి శివ కుమార్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరిన వారు తదితరులు పాల్గొన్నారు

# ఆనంద్ షాపింగ్ మాల్ పునః ప్రారంభం...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో బుధవారం ఆనంద్ షాపింగ్ మాల్ పున ప్రారంభించగా ఇట్టి ప్రారంభ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పలువురు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలను ఆనంద్ షాపింగ్ మాల్ అధినేతలు శాలువాలతో సన్మానించారు

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు...

కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పరిసర గ్రామ ప్రజలకు భక్తులకు కోరుట్ల పట్టణ శ్రీ సాయి రామా దేవాలయంలో తేదీ 01 02 2026 ఆదివారం రోజున బాగా పౌర్ణమి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించబడును ఉదయం 9 గంటలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో అత్యంత వైభవంగా నిర్వహించబడును కూర్చుండు దంపతులు ముందుగా 1000 రూపాయలు చెల్లించి రసీదు పొంది ముందుగా తమ పేరు నమోదు చేసుకోగలరు వ్రతమునకు కావలసిన అన్ని పూజా సామాగ్రి దేవాలయం నుండి సమకూర్చబడును కావున భక్తులు పై కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ సాయినాథుని శ్రీ సత్యనారాయణ స్వామి వార్ల అఖండ కృపకు పాత్రులు కాగలరని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే కాంతరెడ్డి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అండ్ డైరెక్టర్లు దేవాలయ అర్చక సిబ్బంది కోరుచున్నారు

# భారత రాష్ట్ర సమితి పార్టీ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ కో కన్వీనర్ ల నియామకం...

**పార్టీ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ గా బైరి విజయ్ కుమార్**



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన భారత రాష్ట్ర సమితి పార్టీ లీగల్ సెల్ నియామక పత్రాలను బుధవారం అధికారికంగా అందజేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ గా బైరి విజయ్ కుమార్ కో కన్వీనర్ లుగా సుతారి నవీన్ కుమార్ వనపర్తి క్రాంతి కుమార్ వేముల నాగరాజు కటుకం రాజేష్ ఊరడి నరేందర్ రాస గౌతమ్ అల్వాల వినయ్ కుమార్ సదుల మాధురి ఓటారికారి రంజిత గట్ల సృజన్ కుమార్ లను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు ఇట్టి నియామకాల పట్ల భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యదర్శి గుడ్ల మనోహర్ తదితర నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ నూతనంగా నియమితులైన లీగల్ సెల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన భారత రాష్ట్ర సమితి పార్టీ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ కో కన్వీనర్ లు పార్టీ న్యాయపరమైన కార్యకలాపాలను సమర్థవంతంగా బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు

# విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం ఈజీఎస్ ద్వారా 4 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి అట్టి నిధుల ద్వారా నిర్మించిన టాయిలెట్లను బుధవారం స్థానిక సర్పంచ్ ద్యాగ గంగాధర్ తో కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం ఈజీఎస్ ద్వారా 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా అట్టి నిధుల ద్వారా చేపట్టిన టాయిలెట్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు స్థానిక సర్పంచ్ ద్యాగ గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘ భవనానికి భూమి పూజ...

***కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు***

***గ్రామ సర్పంచ్ దూడ రంజిత్ రెడ్డి***

***కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి***



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర మహిళా సంఘానికి 10 లక్షల రూపాయలు మంజూరు కాగా శ్రీ వెంకటేశ్వర మహిళా సంఘ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ దూడ రంజిత్ రెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం లతో కలిసి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం శ్రీ వెంకటేశ్వర మహిళా సంఘం సభ్యులు గ్రామ ప్రజలు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నేతలు శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు ధర్మారం గ్రామ సర్పంచ్ దూడ రంజిత్ రెడ్డి కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ధర్మారం గ్రామ ప్రజలు శ్రీ వెంకటేశ్వర మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాలను పరిశీలన...

**అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి**



జగిత్యాల జనవరి 28 (వుదయం ప్రతినిధి) మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో కోరుట్ల రాయికల్ పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పలు పోలింగ్ కేంద్రాలను అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి పరిశీలించారు అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ నిర్వహణ తీరు భద్రతా ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దన్నారు అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తో పాటు డిఎస్పి రాములు కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ సబ్ ఇన్స్పెక్టర్ లు చిరంజీవి సుధీర్ రావు తదితరులు పాల్గొన్నారు

# యువ మహిళా క్రికెటర్లకు హిమాలయ తోడ్పాటు - 1డెర్‌వుమన్ అకాడమీతో ముందడుగు



ఆదిలాబాద్ , జనవరి 26: యువతులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి తమకు ఇష్టమైన రంగాలలో విజేతలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'హిమాలయ వెల్‌నెస్' ముందడుగు వేసింది. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని '1డెర్‌వుమన్ అకాడమీ'ని ప్రారంభించింది. ఈ అకాడమీ ద్వారా యువ మహిళా క్రికెట్ ఆశావహులను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మహిళా జట్టు ఆటగాళ్లతో మాట్లాడే అవకాశం కల్పిస్తోంది. వంద మందికి స్కాలర్‌షిప్‌లను కూడా అందించనుంది. క్రికెట్‌కు సంబంధించిన విలువైన సూచనలు, మార్గనిర్దేశం ఒక ఇంటరాక్టివ్ చాట్‌బాట్ రూపంలో అందిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అకాడమీ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించనున్నారు. తుది అసైన్‌మెంట్‌నే స్కాలర్‌షిప్ దరఖాస్తుగా పరిగణించనున్నారు. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూహిమాలయలో చేపట్టే ప్రతి కార్యక్రమం స్పష్టమైన ఫలితాలు అందించే లక్ష్యంతో రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ అకాడమీ ద్వారా యువతులలో విద్య, ఆత్మవిశ్వాసం, దీర్ఘకాలిక అభివృద్ధికి మద్దతుగా నిలిచే వ్యవస్థాత్మక మార్గాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ బ్యూటీ, పర్సనల్ కేర్ మార్కెటింగ్ డైరెక్టర్ రాగిణి హరిహరన్ మాట్లాడుతూ బాలికలు తమ సొంత ప్రయాణాల్లోనూ మద్దతు పొందాలన్న ఉద్దేశంతో ఈ అకాడమీని ప్రారంభించామన్నారు. ఈ అకాడమీ ద్వారా సాంకేతికతను విశ్వసనీయతతో మిళితం చేస్తూ ఈ తరం యువతకు మార్గనిర్దేశం అందేలా చేయగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ బ్యూటీ, ఫేస్ కేర్ జనరల్ మేనేజర్ అభిషేక్ ఆశత్ మాట్లాడుతూ ఈ అకాడమీ కేవలం అవగాహన కల్పించడానికే పరిమితం కాదన్నారు. మార్గనిర్దేశంతో కూడిన ఇంటరాక్షన్లు, వనరులు, స్కాలర్‌షిప్‌లతో జీవితంలోని కీలక దశలో ఉన్న బాలికలకు మద్దతుగా నిలవడమే మా లక్ష్యమన్నారు. హిమాలయకు వెల్‌నెస్ అంటే కేవలం ఉత్పత్తులకే పరిమితం కాదన్నారు. ఆత్మవిశ్వాసం, సామర్థ్యం, దీర్ఘకాలిక ప్రభావాన్ని పెంపొందించడం అన్నారు. డిజిటల్ వేదికకే పరిమితం కాకుండా ఫీమేల్ క్రికెట్ అకాడమీతో కలిసి ఒక ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. ఈ టోర్నమెంట్‌కు 200కు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో 25 మంది యువ బాలికలు ఆర్సీబీ జట్టును ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందారన్నారు.

# ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలి...

**నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి...**

**నామినేషన్ కేంద్రాలను పరిశీలన...**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) మెట్ పెల్లి కోరుట్ల మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఫామ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి కోరుట్ల ఆర్డీఓలు శ్రీనివాస్ జివాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్లు ఎన్నికల సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఆనంద్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో ఆనంద్ షాపింగ్ మాల్ పునః ప్రారంభించారు ఇట్టి పునః ప్రారంభ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆనంద్ షాపింగ్ మాల్ నిర్వాహకులు ఎమ్మెల్యే సంజయ్ ని శాలువాతో సత్కరించారు

## ఆనంద్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ వేడుకల్లో విద్యాసాగర్ రావు



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో ఆనంద్ షాపింగ్ మాల్ పునః ప్రారంభించారు ఇట్టి పునః ప్రారంభ వేడుకల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈ సందర్భంగా ఆనంద్ షాపింగ్ మాల్ నిర్వాహకులు విద్యాసాగర్ రావు ను శాలువాతో సత్కరించారు

## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ...



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం తిమ్మయ్య పల్లి గ్రామం మహిళా సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టపోయే నిర్మాణ పనులను బుధవారం స్థానిక గ్రామ సర్పంచ్ పల్లెపు సుమలత అశోక్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం లతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భవన నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరారు అనంతరం స్థానిక గ్రామ ప్రజలు మహిళా సంఘం సభ్యులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు స్థానిక సర్పంచ్ పల్లెపు సుమలత అశోక్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తిమ్మాయిపల్లి గ్రామ ప్రజలు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పలువురినికి యాదవ సంఘ సన్మానం...



జగిత్యాల జనవరి 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల సబ్ ట్రెజరీ ఆఫీసర్ మానుక సత్యనారాయణ యాదవ్ వెటర్నరీ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న వెల్పుగొండ కుమార స్వామి యాదవ్ లను తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘ పక్షాన రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అప్పాల గంగయ్య యాదవ్ బీనవేని గంగన్న యాదవ్ లు శాలువాలతో సత్కరించి భగవద్గీతలను ప్రదానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు బిసి ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని 24 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని కోరారు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమిళ్ల మల్లారెడ్డి భార్య నేమిళ్ల లక్ష్మి ఇటీవల మరణించగా బుధవారం మల్లారెడ్డి స్వగృహంలో మల్లారెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మాజీ మండల పరిషత్ సభ్యులు ఆర్సిరెడ్డి రాజేష్ ఆయిల్ లేని జగదీష్ వార్డు సభ్యులు అల్లేపు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు






జగిత్యాల జనవరి 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ 43వ వార్డుకు చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్మల అంజయ్య 18వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు భూమయ్య 36వ వార్డుకు చెందిన బిజెపి నాయకులు అరుమూల మానస శివకుమార్ లు తమ అనుచరులతో కలిసి భారత రాష్ట్ర సమితి పార్టీ లో చేరగా వారికి భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లతో కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు ఉపాధ్యక్షులు వల్లేం మల్లేశం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్ గంగారెడ్డి బండారి విజయ్ తిరుపతి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నూతనంగా పార్టీలో చేరిన నాయకులు వారి అనుచరులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికకు తొలి రోజు ఏడు నామినేషన్లు...

కోరుట్ల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం మొదటి రోజున మొత్తం 7 నామినేషన్లు దాఖలయ్యాయి 29వ వార్డు నుండి యాటం పద్మ 10వ వార్డు నుండి దాసరి సునీత 11వ వార్డు నుండి దాసరి రాజశేఖర్ 19వ వార్డు నుండి ఎంఏ నయీం 31వ వార్డు నుండి పెండం గణేష్ 24వ వార్డు నుండి శీలం జయలక్ష్మి 16వ వార్డు నుండి బలిజ రాజిరెడ్డి లు నామినేషన్లు దాఖలు చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి అండ్ మున్సిపల్ కమిషనర్ జి రవీందర్ తెలిపారు

# వ్యక్తి ఆత్మహత్య కు కారణమైన ఆరుగురు నిందితులు...

**ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానా**

జగిత్యాల జనవరి 28 (వుదయం ప్రతినిధి) కన్న కొడుకును బలవంతంగా దూరం చేసి తీవ్ర మనస్థాపానికి గురిచేసి ఆత్మహత్యకు పాల్పడే విధంగా చేసిన కేసులలో నిందితులుగా ఉన్న ఆరుగురికి మెట్పల్లి అసిస్టెంట్ సెషన్ జడ్జి డి నాగేశ్వర్ రావు ఐదేళ్ల సాధారణ కారాగార శిక్ష ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు వివరాల్లోకి వెళితే... జగిత్యాల పట్టణానికి చెందిన పెద్దిరాజుకు మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సునీతతో 2004 సంవత్సరంలో వివాహం జరిగింది వారికి మురారి అనే కుమారుడు ఉన్నాడు సునీత అనారోగ్య కారణాలతో రెండు ఆరు 2011న ఉరివేసుకొని మృతి చెందింది సునీత మృతి చెందిన అనంతరం ఆమె తల్లిదండ్రులు బంధువులు మురారిని తీసుకెళ్లి తండ్రి పెద్దిరాజుకు ఇవ్వకుండా వేధింపులకు గురి చేశారు తమ కుమారుడని చూడనివ్వక దుర్భాషలాడటంతో పెద్దిరాజు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు ఈ నేపథ్యంలో 4-10-2011న పెద్దిరాజు ముత్యంపేటకు వెళ్లి తమ కుమారుని ఇవ్వమని కోరగా నిందితులు అందరూ కలిసి డబ్బులు డిమాండ్ చేస్తూ కుమారుని ఇవ్వకుండా తీవ్రంగా వేధించడంతో అక్కడే ఉన్న యాసిడ్ సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు వెంటనే అతనిని మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం జగిత్యాల కరీంనగర్ ఆసుపత్రులకు తరలించారు తేదీ 5 10 2011న చికిత్స పొందుతూ మృతి చెందారు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర విచారణ అనంతరం నిందితుల వేధింపుల కారణంగానే పెద్దిరాజు ఆత్మహత్యకు పాల్పడ్డాడని నిర్ధారించారు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి ఆరుగురికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు శిక్ష పడ్డ నిందితులో సింగపాణి స్వామి లక్ష్మి మహేష్ ఐతర వేణి భూమయ్య రామడుగు రవి భగలక్ష్మి లు ఉన్నారు ఇట్టి కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషిచేసిన సబ్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి సత్యనారాయణ రాజమౌళి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్ సిఎంఎస్ సబ్ ఇన్స్పెక్టర్ కోర్టు కానిస్టేబుల్ వినోద్ లను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావుజిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేత..**



ఖమ్మం, వుదయం బ్యూరో జనవరి 28: జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు కట్టా శేఖర్ కోరారు. బుధవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ ని కలిసి పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ అందించి ఉపాధ్యాయుల సమస్యలను నివేదించారు. వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సమస్యల పరిష్కారం పట్ల జిల్లా విద్యాధికారి సానుకూలంగా స్పందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, గుడిపూడి శ్రీనివాసరావు, ఖమ్మం నగర అధ్యక్షులు పుసులూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శాంత రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు బి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ గోగుల జగదీశ్వర్ హఠాన్మరణం.



పరకాల జనవరి 28 (వుదయం ప్రతినిధి): పరకాల తెలంగాణ ఆన్లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత, జర్నలిస్టు సంఘం హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, ఆంధ్రప్రభ ప్రతినిధి మెండు రవీందర్ తదితరులు గోగుల జగదీశ్వర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిఅంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది గణేష్,రాళ్ళబండి శ్రీనివాస్,క్యాతం సతీష్ పావుశెట్టి వెంకటేశ్వర్లు, చందుపట్ల రాజేందర్ రెడ్డి అడగాని జనార్ధన్, వెంకట్ రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో విద్యావేత్త దామోదర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**...ఎన్నికల హామీల అమలే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట...**



వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల కార్యలయం లో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు , జిల్లా అధ్యక్షుడు అయూబ్ సమక్షంలో పట్టణ కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, ఉన్నత విద్యావంతు ఈగ దామోదర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజా ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. రాబోయే వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులకు గాను 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కౌన్సిలర్ టికెట్లకు విస్తృత పోటీ నెలకొన్నదని, అర్హులైన వారికి టికెట్లు కేటాయిస్తామని తెలిపారు. టికెట్ ఎవరికొచ్చినా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. 12 వార్డుల్లో 12 వార్డులు గెలిచి వర్ధన్నపేట నుంచి సీఎం రేవంత్ రెడ్డి గారికి ఘన విజయం గిఫ్ట్గా అందిస్తామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూవర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ కోరారు. గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధి పనులను కేవలం రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతూ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. వర్ధన్నపేటను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన విద్యావేత్త దామోదర్తో పాటు ఇతర నేతలకు పార్టీలో సముచిత ప్రాధాన్యత కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని మహమ్మద్ ఆయూబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టెస్కాబ్ క్యాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, డివిజన్ కార్పొరేటర్ల తూర్పాటి సులోచన సారయ్య, జన్ను శీభరాణి అనిల్ కుమార్, మాజీ జడ్పీటిసి బానోతు సింగిలాల్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు, సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, గడ్డం శివరాం ప్రసాద్, దేవకరకొండ అనిల్,
కట్కూరి స్వామి, రమేష్ యాదవ్, తో టౌన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో నమూనా ఈఏపీసెట్?**

# 2026కు విశేష స్పందన



సత్తుపల్లి జనవరి 28 (వుదయం ప్రతినిధి)మండల పరిధిలోని బి గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయిలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాలల ఎం.పి.సి విద్యార్థినీ, విద్యార్థుల కోసం సాయిస్ఫూర్తి స్వయంప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో నమూనా ఈఏపీసెట్?2026 ప్రవేశ పరీక్షను నిర్వహించారు. సాయిస్ఫూర్తి స్వయంప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు సిబ్బంది వ్యయప్రయాసలతో నేటి విద్యార్థినీ, విద్యార్థులకు సాంకేతిక విద్యపై అవగాహన కల్పించాలనే పట్టుదలతో ఈ నమూనా ఈఏపీసెట్?2026 ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షను బహుళ ఐచ్ఛిక విధానంలో నిర్వహించారు. ఈ పరీక్ష విధానం ప్రకారం గణితం ? 80 ప్రశ్నలు, 80 మార్కులు, రసాయనశాస్త్రం ? 40 ప్రశ్నలు, 40 మార్కులు, భౌతికశాస్త్రం ? 40 ప్రశ్నలు, 40 మార్కులు, మొత్తం 160 ప్రశ్నలు, 160 మార్కులు, 180 నిమిషాల వ్యవధిలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడినట్లు కళాశాల నమూనా ఈఏపీసెట్?2026 ప్రవేశ పరీక్ష కన్వీనర్ మరియు కళాశాల ఈఈఈ విభాగాధిపతి కోట రామకృష్ణప్రసాద్ వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ ఇటువంటి పరీక్షల ద్వారా విద్యార్థినీ, విద్యార్థులు తమ నైపుణ్యాలను పరీక్షించుకోవడంతో పాటు పరీక్షల పట్ల ఉండే భయం, బిడియం వంటి భావాలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. విద్యలో పరీక్షలు విజయానికి ఒక సోపానమని, శాయశక్తులా కృషి చేస్తే ఆ కృషే అద్భుతమైన ఫలితాలను అందిస్తుందని అన్నారు. విద్యపై దృష్టి కేంద్రీకరించి సానుకూలంగా, ప్రశాంతంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు ఆత్మవిశ్వాసంతో ఉండాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి సెల్ నంబరు 9963084558, కళాశాల ప్రవేశాల ఇన్చార్జి కోట రామకృష్ణప్రసాద్ మొబైల్ నంబరు 9642621363లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షకు హాజరైన విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత కోర్సులకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఏ విభాగంలో చదువు కొనసాగించాలన్న ఆలోచన విద్యార్థుల్లో మొదలవుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సుల ద్వారానే ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని వివరించారు. చిన్న వయసులోనే ఉద్యోగంలో స్థిరపడాలనుకునే వారు, ఇంజనీరింగ్ నిపుణులుగా ఎదగాలనుకునే విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సులు మంచి వేదికగా నిలుస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఇంజనీరింగ్లో పట్టభద్రులైన అనేక మంది ఎఐ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానంతో సాఫ్ట్వేర్ రంగంలో మంచి వేతనాలతో జీవితంలో స్థిరపడుతున్నారని తెలిపారు. చదువుకు తగ్గ ఉద్యోగాలు సాధించి చాలామంది విదేశాల వైపు ప్రయాణం సాగిస్తున్నారని అన్నారు. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన విద్యార్థులు మార్కెట్ అవసరాలకు తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ముందుంటున్నారని చెప్పారు. అంతేకాకుండా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈఏపీసెట్?2026లో సాధించిన ర్యాంకు ఆధారంగా కౌన్సెలింగ్ విధానంలో నేరుగా ఇంజనీరింగ్ బీటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యుడు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన విద్యా ట్రస్టీ బండి అన్విద వర్చువల్ విధానం ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి దాసరి ప్రభాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, కళాశాలలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది మరియు ఇంటర్మీడియట్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజు కళాశాలలో నిర్వహించిన నమూనా ఈఏపీసెట్?2026 పరీక్షను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి పర్యవేక్షించారు.

## మోడల్ పాఠశాలలో సహాయక వంట మనిషి కోసం మూడు అప్లికేషన్లు త్రీ మెన్ కమిటీ అప్లికేషన్ల పరిశీలన

**ముగ్గురికి డెమో ఇంటర్వ్యూ, కలెక్టర్కు నివేదిక.మోడల్ స్కూల్ పరిశీలన త్రీ మెన్ కమిటీ**





.ఖానాపురం, జనవరి 28 (వుదయం ప్రతినిధి):మండలంలోని బుధరావుపేట మోడల్ పాఠశాలలో సహాయక వంట మనిషి కోసం దరఖాస్తులు ఆహ్వానించగా ముగ్గురు దరఖాస్తులు చేసుకోగా దరఖాస్తు చేసుకున్న ముగ్గురి దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి డెమో నిర్వహించి ఇంటర్వ్యూ పూర్తి చేసి ముగ్గురి నివేదికలను జిల్లా కలెక్టర్కు పంపించినట్లు త్రీ మెన్ కమిటీ సభ్యులు ఎంపీడీవో వనపర్తి అద్వైత. తహసిల్దార్ నంగులూరి రమేష్, ఎంఈఓ ఎం చరణ్ సింగ్ తెలిపారు. అనంతరం మోడల్ పాఠశాలలోని విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులకు చదువుపై పలు సూచనలు చేసి అనంతరం మధ్యాహ్న భోజనాన్ని క్షుణంగా పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంను ఎంపీడీవో చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పీ సునీత ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు ప్రశాంతంగా జరిగిన నామినేషన్ ప్రక్రియ...

జగిత్యాల జనవరి 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలకు జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకి సంబంధించి 136 వార్డులకు గాను మొదటి రోజు జనవరి 28వ తేదిన 64 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ తెలిపారు

**మున్సిపాలిటీల వారిగా**

ధర్మపురి 15 వార్డులకు గాను 10 నామినేషన్లు జగిత్యాల 50 వార్డుల గాను 21 నామినేషన్లు కోరుట్ల 33 వార్డుల గాను 07 నామినేషన్లు మెట్ పెల్లి 26 వార్డుల గాను 17 నామినేషన్లు రాయికల్ 12 వార్డుల గాను 9 నామినేషన్లు మొత్తం 64 నామినేషన్లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ తెలిపారు

## గట్టు ప్రసాద్ అంత్యక్రియలకు హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు.



ధర్మసాగర్ వుదయం ప్రతినిధి)ఈ రోజు అనారోగ్యం తో స్వర్గస్తులైన కీ శే గట్టు ప్రసాద్ బాబు అంత్యక్రియలు ఈ రోజు జరిగాయి. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో గట్టు ప్రసాద్ బాబు స్వగృహం కు వచ్చి వారి పార్థివ దేహానికి పూలవమాల వేసి,పార్టీ కండువా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు ,నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ, గట్టు ప్రసాద్ బాబు పార్టీ కోసం ఎంతో నిబద్ధత తో పని చేశారు. అలాంటి గొప్ప నాయకున్ని ఈరోజు మనం కోల్పోవడం చాలా బాధాకరంమేము వరంగల్లో పార్టీ కార్యక్రమాలకు ఎప్పుడు వచ్చినా కూడా ప్రసాద్ బాబు పార్టీ మీటింగుల్లో చాలా చురుకుగా ఉండేవారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం వ్యక్తిగతంగా మాకు అటు టీడీపీ పార్టీకి తీరని లోటుగా భావిస్తున్నాము. అలాగేగట్టు ప్రసాద్ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాము. ఈ అంతిమ యాత్రలో పుట్ట రజినీకాంత్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్, బంటు వెంకటేశ్వర్లు జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, సామ భూపాల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ, బండి పుల్లయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ , శ్రీపతి సతీష్ బిసి సెల్ అధ్యక్షులు, పోలంపల్లి అశోక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ అర్చన పెళ్లి విద్యాసాగర్ రావు , ముంజ వెంకట్రాజ్యం గౌడ్ టి ఎన్ యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భువనగిరి పార్లమెంటు అధ్యక్షులు కృష్ణమాచారి , బాలకృష్ణ అభిమాన సంఘం కన్వీనర్ జిఎల్ శ్రీధర్ , వర్ధన్నపేట ఇంచార్జ్ మరియా సురేఖ, రాష్ట్ర నాయకులు బైరపాక ప్రభాకర్, నరేష్ నాయక్, జయశంకర్, మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, బుక్క రామచంద్రయ్య, ఆరూరి రాజు, మేకల రమేష్ యాదవ్, కాసర్ల ఏలియా, కలకోట రమేష్, కొట్టే దామోదర్ ఉపాధ్యక్షులు మాజీ, ఉమ్మడి వరంగల్ జిల్లా, జనగాం జిల్లా టీడీపీ నాయకులు,అన్ని మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బికేఎస్ కార్యాలయంలో ఘనంగా భారతమాత పూజ

**నారాయణపేట టౌన్, ఉదయం**




నారాయణపేట జిల్లా భారతీయ కిసాన్ సంఘం కార్యాలయంలో భారత్ మాత పూజ నిర్వాణ కార్యక్రమం బుధవారం ఆ సంఘం నాయకులు రైతులు నిర్వహించారు. భారత్ మాత పూజ, గోమాత పూజ, బలరాం భగవాన్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు.జనవరి 26 నుండి ఫిబ్రవరి2 వ తేదీ వరకు ప్రతి గ్రామంలో భారత్ మాత పూజ నిర్వహించి ప్రతి రైతు పాల్గొనాలని భారతీయ కిసాన్ సంగ్ పిలుపులో భాగంగా ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. భారతీయ కిసాన్ సాంగ్ ప్రధానంగా నాలుగు పండుగలు జనవరి 26 భారత్ మాత పూజ, గోకులాష్టమి , శ్రీ భగవాన్ బలరామ జయంతి, భారతీయ కిసాన్ సాంగ్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి గ్రామంలో రైతు సోదరీ సోదరీమణులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.భారత్ మాత ప్రతిమను అలంకరించి పూల దండలు వేసి భూమిపై భూపేడతో అలికి రంగురంగుల ముగ్గుతో అలంకరించి దీప ధూపాలతో నైవేద్యం సమర్పించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా సహకార దర్శి ఓబులాపురం మైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శాశమోల బాలప్ప, గొడుగు లక్ష్మీనారాయణ,బాపనపల్లి రాము, నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప, నగర ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ రెడ్డి, జాజాపురం లక్ష్మీకాంత్,మన్ని కాట్రే రాము, షేర్నపల్లి కూర రాములు,మండల అధ్యక్షులు గణపా శ్రీనివాస్,ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, పెరపళ్ళ అరుంధతి, పళ్ళ నరసింహులు, దేవేందర్, పగటి మారి నరసింహారెడ్డి,నాగరాజు,గ్రామ అధ్యక్షుడు మాగా నూరు తాళంగేరి శ్యామ్, ఉప సర్పంచ్ ఆనంద్, మున్కంపల్లి మల్లికార్జున్,జిల్లా సహకార దర్శి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

**గద్వాల, ఉదయం**




మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గద్వాల్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు స్వీకరించు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పోటీ చేయు అభ్యర్థులకు అందించే పత్రాలు, నామినేషన్ డిపాజిట్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు, సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు.మున్సిపాలిటీకి ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు, కుల, ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు. పోటీ చేయు అభ్యర్థులు మున్సిపాలిటీ కి చెల్లించాల్సిన పన్నులు పెండింగ్ ఉంటే వెంటనే కట్టించుకోవాలన్నారు. అభ్యర్థులు నామినేషన్ ఫారాన్ని పూర్తిగా పూరించి, ఏ అంశం కూడా వర్తించని పక్షంలో ఖాళీగా వదలకుండా నీల్ అని నమోదు చేసేలా అధికారులు వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. నామినేషన్ల డిపాజిట్ స్వీకరించాక రసీదును అందజేయాలన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు ప్రతిపాదించే ఇద్దరినీ మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలన్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ లో ఉండే అన్ని అంశాలను అభ్యర్థులు కరెక్టుగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ స్వీకరణ వివరాలు టి–పోల్ లో పక్కాగా నమోదు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా పోటీ చేయు అభ్యర్థులకు అవసరమైన సలహాలను ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. హెల్ప్‌డెస్క్ వద్ద వార్డు వారీగా పోలింగ్ స్టేషన్‌ల జాబితా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పత్రాలను పోటీ చేయు అభ్యర్థులకు అందజేయాలనీ, అందులోని మార్గదర్శకాలు వారు క్షుణ్ణంగా అర్థం చేసుకొని పాటించేలా చూడాలన్నారు.ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

**గద్వాల, ఉదయం**



మున్సిపాలిటీ ఎన్నికల్లో నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులకు వివిధ బాధ్యతల నిర్వహణపై కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నోడల్ అధికారి తమకు కేటాయించిన బాధ్యతలపై పూర్తి అవగాహనతో సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, ఎన్నికల ఖర్చుల లెక్కల పర్యవేక్షణ, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల నిర్వహణ తదితర అంశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో అత్యధికంగా విద్యాశాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నందున మ్యాన్ పవర్ నిర్వహణ బాధ్యతలు విద్యాశాఖ అధికారులు చూసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సమగ్ర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, బ్యాలెట్ విధానాలపై పూర్తి అవగాహన కల్పించాలని శిక్షణ అధికారికి తెలిపారు. బ్యాలెట్ బాక్సుల నిర్వహణ పక్కాగా చేయాలని డీ.ఎల్.పి.ఓ కు ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి రవాణా సజావుగా జరిగేలా వాహనాల కేటాయింపు చేయాలని రవాణా శాఖ తెలిపారు. ఎన్నికలకు అవసరమైన మెటీరియల్ మేనేజ్‌మెంట్, భద్రత,పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. రిపోర్టులు, రిటర్న్‌లను సకాలంలో సమర్పించాలని డీపీఎంకు ఆదేశించారు. ఎన్నికల హెల్ప్‌లైన్ నిర్వహణతో పాటు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి శాఖకు ఆదేశించారు.

జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, జడ్పీ డిప్యూటీ సీఈఓ నాగేంద్రం, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో 2కే వాకతాన్ నిర్వహణ

**మహబూబ్ నగర్, ఉదయం**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పాలమూర్ యూనివర్సిటీ నుండి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు మహబూబ్‌నగర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో 2కే వాకథాన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలమూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూరోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని సామాజిక బాధ్యత. యువత రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండి, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే ప్రమాదాలను నివారించగలుగుతాం అని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

అనంతరం పోలీస్ శాఖ తరపున అదనపు ఎస్పీ ఎన్ బి రత్నం మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని సూచిం చారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ మాట్లాడు తూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు.ఈ 2కె వాకథాన్ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా రవాణా అధికారి రఘు కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహనను వ్యక్తం చేశారు.

# పార్టీ టికెట్ వచ్చిందని ప్రచారం చేస్తే కఠిన చర్యలు

**నారాయణపేట టౌన్, ఉదయం**

నారాయణపేట మున్సిపాలి టీలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయు అభ్యర్థుల పేర్లు ఇంకా అధిష్టానం కానీ కుంభం శివకుమార్ రెడ్డి అధికారికంగా ఎవరిని ప్రకటించ లేదనీనారాయణపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.పార్టీ టికెట్ ఖరారు అయినట్టు ఎవరైనా చెప్పుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు.

# నామినేషన్ కు ముందే ప్రచారం ప్రారంభం ఆదరించండి..అభివృద్ధి చేస్తా



**నారాయణపేట టౌన్, ఉదయం**

నారాయణపేట మున్సిపల్ 9వ వార్డులో బిజెపి అభ్యర్థిగా మాజీ కౌన్సిలర్ సుజాతకృష్ణ నామినేషన్ కు ముందే వార్డు లో ప్రచారం ప్రారంబించారు. మైసమ్మ ఆలయంలో బుధవారం పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి ఓటు వేసి గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీఇచ్చారు. గతంలో ఎంతో అభివృద్ధి చేశానని మళ్ళీ ఇప్పుడు ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని ఓటర్లను కోరారు.ప్రచారం నాయకులు టి.ఆశప్ప,బాబు మేస్త్రి, కృష్ణప్ప, లక్ష్మన్, మహదేవ్, గజేంద్ర, భీమ్రాజ్, నందు, నర్సింహ, ఆనంద్, లింగరాజ్ పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రసాద్ శెట్టి కి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

**నారాయణపేట, ఉదయం**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని పిఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ శెట్టి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. సామాజిక సేవలో భాగంగా ఆయన చేసిన కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.అత్యధిక హెల్త్ క్యాంపు లలో చేసిన సేవలను గుర్తించి రికార్డ్స్ లో చోటు దక్కినట్లు ఆయన తెలిపారు.2025 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉచిత ఎముకల సాంద్రత పరీక్షా శిబిరాలు నిర్వహించారు. ఉచిత వైద్య సేవల శిబిరాలకు వచ్చిన రోగులకు ఎముకల దృఢత్వానికి సంబంధించిన పరీక్షలు చేయడమే కాకుండా, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసి వారి మననాలు పొందారు. మేయర్ ఆర్గానిక్స్ భాగస్వామ్యంలో ఈ సేవా కార్యక్రమాలను గుర్తించి, మేయర్ ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు డాక్టర్ ప్రసాద్ శెట్టికి ఈ సర్టిఫికెట్‌ను అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఎముకల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం నిరుపేదలకు ఖరీదైన వైద్య పరీక్షలను ఉచితంగా అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో సేవలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ నుంచి బి ఆర్ ఎస్ లోకి భారీ చేరిక



**అలంపూర్, ఉదయం**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ పరిధిలోని ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కుమార్ మాస్టర్, వారి బృందం బుదవారం భారీ సంఖ్యలో అలం పూర్ శాసనసభ్యులు విజయుడు సమక్షంలో బి అర్ ఎస్ పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి పార్టీ లోకి అహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన మధు మాస్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో తమకు, బృందానికి గుర్తింపు లభించకపోవడం, ఐజ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఏకైక మార్గమని మధు మాస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వావిలాల రంగారెడ్డి, ఎక్లాస్ పురం నరసింహరెడ్డి,మల్లయ్య, పి.జె.భద్రయ్య, వేమారెడ్డి, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతి

**అలంపూర్, ఉదయం**



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఈడిగోనిపల్లి గ్రామాభివృద్ధికి సహకరించాలని బుధవారం సర్పంచ్ గొల్ల మంజుల, ఉపసర్పంచ్ గోవిందమ్మ కలెక్టర్, అదనపు కలెక్టర్ ను కలిసి తెలిపారు. బుధవారం గద్వాల కలెక్టర్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తదితర మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అలాగే గ్రామం మీదుగా గట్టు మండలం చిన్నోనిపల్లి (ఆర్ అండ్ ఆర్ సెంటర్) గ్రామానికి వెళుతున్న ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, ఆ రోడ్డుకు మరమ్మత్తు చేయించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు బడే సాబ్ యాదవ్, గ్రామస్తులు ఉన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు

**గద్వాల, ఉదయం**

గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తిరస్కరిస్తూ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని అమరవాయి, బిజ్వారం, కుర్తిరావుల్ చెరువు ప్రజలు, స్థానిక నాయకులు గ్రామ సభల ద్వారా తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజల జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ఏ ప్రయత్నానికైనా వ్యతిరేకంగా నిలవాలని గ్రామ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో ఆమోదించిన తీర్మాన పత్రాలను జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు మలిచేటి రాజీవ్ రెడ్డికి గ్రామ ప్రజలు, నాయకులు అధికారికంగా అందజేశారు. ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పేదల కోసం తీసుకొచ్చిన చారిత్రక సంక్షేమ పథకమని, దాని అసలు స్వరూపాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాస్వామిక వాదిపై ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# తరగతి వారి సామర్థ్యాల సాధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**సదాశివపేట, ఉదయం**




బుధవారం రోజున సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఏ.ఎం.ఎస్ హైస్కూల్ లో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఎంఈవో మాట్లాడుతూ కాంప్లెక్స్ మీటింగ్స్ ప్రధానంగా మూడు అంశాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో తరగతి వారిగా ఎఫ్.ఎల్.ఎన్, ఎఫ్.ఎల్.ఎస్ మాక్ టెస్ట్ మరియు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకుఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి(ఎఫ్.ఎల్.ఎన్), ముఖ్య అంశాలలో ప్రాథమిక అక్షరాస్యత,ప్రాథమిక సంఖ్యాశాస్త్రంలపై పిల్లలందరూ నైపుణ్యాలను సాధించేలా చూడటం, భవిష్యత్తులో నేర్చుకోవడానికి ఇది పునాదిగా మారుతుందని తెలిపారు. ప్రతి ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి విద్యార్థులకు నిర్వహించబోయే ప్రాథమిక అభ్యాస అధ్యయనం(ఎఫ్.ఎల్.ఎస్) మాక్ టెస్ట్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 4వ తరగతి విద్యార్థులకు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా 5వ తరగతి ప్రవేశానికి, ప్రతి పాఠశాలకు అందించిన గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ ఐటం బ్యాంకు లోని అంశాలపై, ప్రతి విద్యార్థి సాధించే విధంగా కృషి చేయాలని ముఖ్య ఉద్దేశంతో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్యానల్ ఇన్స్ స్పెక్షన్ నోడల్ ఆఫీసర్ సురేష్,జిల్లా ప్యానల్ ఇన్స్ స్పెక్షన్ సభ్యుడు వల్లభ జోషి, ఎమ్మార్పీలు పద్మ, సురేష్, మహేష్, పాఠశాలల హెచ్ఎంలు, టీచర్స్, సిఆర్పిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# మంత్రి ఘనంగా పూజలు

**సంగారెడ్డి, ఉదయం**



సంగారెడ్డిలో శ్రీ రాజ శ్యామల దేవి నవ రాత్రుల మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో జరిగిన ముగింపు ఉత్సవాలకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల తరపున ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మరకతలింగ అభిషేకం, రుద్రహోమం, కుంకుమార్చన, శ్రీ చండీ హోమం అంగరంగ వైభవంగా నిర్వహించగా ఆశ్రమం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల సౌకర్యార్థం మనహాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణతో కార్యక్రమం భక్తిపూర్వకంగా ముగిసింది.ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, వీరశై వ సమాజ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పిఎండిడికేవై తో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలి

**గద్వాల, ఉదయం**



పిఎండిడికేవై( ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన) తో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పిఎండిడికేవై కు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికైన నేపథ్యంలో పథకం అమలుపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటలు పండించడమే కాక అనుబంధ రంగాలైన మత్స్య, పాడి పరిశ్రమ, తదితర రంగాల్లో కూడా రాణించి ఆర్థికంగా ఎదిగేందుకు కావాల్సిన సహాయ సహకారాలను పిఎండిడికేవై ద్వారా అందించాలన్నారు. జిల్లాలో బీచుపల్లి వద్ద ఆయిల్ మిల్లు కూడా ఉండడంతో ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ద్వారా లబ్ధి పొందేలా అవసరమైన శిక్షణ రైతులకు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించాలంటే కృషి విజ్ఞాన కేంద్రం వంటి శిక్షణ సంస్థలు రైతులకు అవసరమైన ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాబార్డ్, ఇతర బ్యాంకింగ్ రంగాలు ప్రభుత్వం నుంచి రైతులకు సబ్సిడీ రుణాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తుండడంతో అర్హులైన అన్నదాతలందరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కింద నీటిపారుదల పుష్కలంగా ఉండడంతో వ్యవసాయంతో పాటు చేపల పెంపకానికి ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రగతికి ఇప్పటికే వివిధ పథకాలను ప్రవేశపెట్టినందున వాటిని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని రైతులు పీఎండీడీకే వై తో ఆర్థికంగా లబ్ధి పొందేలా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఎఓ సక్రియ నాయక్, సంగీత లక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, ఎల్డిఎం శ్రీనివాసరావు, మత్స్య శాఖ అధికారిని షకీలా భాను, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్ర కుమార్ రెడ్డి, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్, ఉదయం**



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. బుధవారం వమహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి తోకలిసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయుటకు పోటీచేసే అభ్యర్థులకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలనిఅధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో చెక్ లిస్ట్ స్పష్టంగా తెలిసేలా ప్రదర్శించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని సూచించారు.ఫ్రీ సింబల్స్ ను ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి, రిటర్నిం గ్, అసిస్టెంట్, వార్డు అధికారులు, ఉన్నారు.

# గద్వాల్ జిల్లా హాస్పిటల్ లో ఆయుష్ ప్రకృతి వైద్య శిబిరం

**గద్వాల, ఉదయం**



జోగులాంబ గద్వాల జిల్లా జనరల్ హాస్పిటల్ లో న్యాచురోపతి, యోగ వైద్య శిబిరాన్ని జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రమేష్ సందర్శించారు. జిల్లా కేంద్రంలోని గవర్న మెంట్ హాస్పిటల్ లో తెలంగాణ ప్రభుత్వం యోగ అధ్యయన పరిషత్, ఆయుష్ శాఖ డైరెక్టర్ అండ్ సెక్రటరీ డాక్టర్ పెరుగు శ్రీకాంత్ బాబు, కొనిజెటి రోషయ్య నేచర్ క్యూర్ హాస్పిటల్ డా. ఏ. మాలతీ శ్యామల సూపరింటెడెంట్ ఏర్పాటు చేసిన ఆయుష్ మెడికల్ క్యాంపు, న్యాచురోపతి ప్రకృతి వైద్యము, యోగ శిబి రం నిర్వహించబడింది. గద్వాల ప్రజలు భారి ఎత్తున వైద్యపరీక్షలు చేయించుకున్నారు. క్యాంపు కోర్డినేటర్ ఏ. నవీన్ జ్యోతి, డా. లక్ష్మీ సువర్ణ, సీనియర్ మెడికల్ ఆఫీసర్, డా. సులేఖ, యోగ ఇన్స్ట్రక్టర్లు, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు. ఈ యొక్క శిబిరంలో అక్యూపెంక్చర్, డైట్ కౌన్సిలింగ్, యోగ థెరపీ, ఫిజియో థెరపీ సేవలను అందించినారు. మొండి మరియు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స నేచర్ క్యూర్ హాస్పిటల్, హైద్రాబాద్ ఐ పీ, ఒ పీ సేవలను ఉపయోగించు కోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వా ల జిల్లాకార్యనిర్వాకసభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి నియామకం



**సంగారెడ్డి, వుదయం**

సంగారెడ్డి జిల్లా పరిధిలోని జహీరాబాద్, కోహిర్, సదాశివాపేట, సంగారెడ్డి, ఇస్నాపూర్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, జిన్నారం, అందోల్–జోగిపేట్, నారాయణఖేడ్ మున్సిపాలిటీలకు ఎన్నికల సమన్వయకర్తగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి గారిని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారు నియమించినను న్నట్లు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో సమన్వయం మెరుగుపరచడం లక్ష్యంగా మాజీ మంత్రివర్యులు, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారు ఈ నియామకం చేసినట్లు ఆయన వివరించారు. పట్లోళ్ల శశిధర్ రెడ్డి అనుభవం పార్టీకి ఎన్నికల్లో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# గ్రామీణ మహిళల ఆరోగ్య రక్షణే లక్ష్యం..జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా, వుదయం**




గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ – గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి లోని ఎస్ ఎస్ గార్డెన్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్తో పాటు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు, వైద్య సలహాలు అందిస్తామని తెలిపారు. క్యాన్సర్‌పై ఉన్న భయాలు, అపోహలను తొలగించి మహిళల్లో ధైర్యం నింపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు . గ్రామీణ మహిళలు తమ ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కుటుంబం కోసం ఎక్కువగా శ్రద్ధ చూపుతారని, దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు . మహిళలకు ప్రధానంగా వచ్చే క్యాన్సర్లు రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ అని, వీటిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా అరికట్టే అవకాశం ఉందన్నారు.ఇందిరా మహిళా శక్తి, మహిళలకు ముందుగా అవగాహన కల్పించి వారి ద్వారా మహిళలందరికీ విస్తృత అవగాహన కల్పించడంతో క్యాన్సర్ ను అరికట్టవచ్చని అన్నారు. మహిళలు తప్పనిసరిగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ఎత్తు, బరువు తక్కువ పిల్లలనుగుర్తించి పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఎన్ ఆర్ .ఇ జి ఎస్ కార్యక్రమం ద్వారా న్యూట్రిషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ...జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆరోగ్య మహిళ పీహెచ్సీలుగా గుర్తించామని తెలిపారు. అక్కడ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏసీ బస్సులతో కూడిన ఈ మొబైల్ క్యాంపుల్లో ఆధునిక వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మేజర్ జీపీలలో, మండల కేంద్రాలలో ఈ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు మొబైల్ క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు సంకోచం విడిచిపెట్టి రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. జిల్లాలో ప్రతి గ్రామానికి ఈ అవగాహన కార్యక్రమం చేరేలా చర్యలు తీసుకోవాలని మహిళాసంఘాలకు సూచించారు. అవసరమైన మహిళలకు మెరుగైన వైద్య చికిత్స అందేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, ఏఐజి హాస్పిటల్ అంకాలాజిస్ట్ ఆంకో–ప్లాస్టిక్ సర్జన్ మరియు యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి నర్రా, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళా సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత




**నారాయణపేట, వుదయం**

నారాయణ పేట జిల్లా కేంద్రం లో శ్యాసన్ పల్లి రోడ్ లో ఆర్ ఎం పి ఎల్ సింగార్ బేస్ సీజన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు మూడు రోజుల పాటు ఉల్లాస భరితంగా కొనసాగాయి. చివరి రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రెండు జట్లు పోటీ పడగా మణికంఠ ఫ్రెండ్స్ టీమ్ విన్నర్ గా నిలిచారు. కర్ణ ఫ్రెండ్స్ టీమ్ రన్నర్ గా నిలిచాయి. గెలుపొందిన విజేతలకు విద్యుత్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షుడు పోలేమోని కృష్ణ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్, గోపి శ్రీకాంత్, సిరి, రఘు, అశోక్, మహేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం

### ఎన్నికల ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

**రామకృష్ణాపూర్,వుదయం**



మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మునిసిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎలక్షన్స్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆశావాహ అభ్యర్థులతో దిశా నిర్దేశం కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభ్యర్థుల ఫైనల్ జాబితా నేడు స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి తెలియజేస్తారని అన్నారు. 22 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ దాఖలు కొరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఆశావహులు చాలా మంది ఉన్నా సరే గెలిచే అభ్యర్థులకే టిక్కెట్ కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ప్రజల కొరకు పని చేసే వారికి అవకాశం దక్కుతుందని అన్నారు.టిక్కెట్ దక్కని వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి అందర్నీ కాపాడుకుంటామని అన్నారు.నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ కంచు కోట గా నిలవాలన్నారు.గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రతీ ఇంటికి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను వివరించాలని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కోర్ కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... రాబోయే 3 ఏండ్లు మన కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి నమ్మకద్రోహం చేస్తే వారిని ఉపేక్షించేది లేదని, తాట తీస్తామని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం, యంత్రాంగం అన్ని మనయేనని పార్టీకి ద్రోహం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలే తప్ప నమ్మక ద్రోహం చేస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, కోర్ కమిటీ సభ్యులు, 22 వార్డుల కౌన్సిలర్ ఆశావాహ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## డీసీఎం కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి



**వెల్దండ, వుదయం**

డీసీఎం కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది పోలీసు వివరాల ప్రకారం హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై మండల పరిధిలోని నారాయణపూర్ గేటు వద్ద కల్వకుర్తి నుండి హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం హైదరాబాదు నుండి కల్వకుర్తికి వెళ్తున్న కారు ఎదురుగా ఢీకొట్టగా కారులో ఉన్న వల్లభ దాసు వెంకటేష్ (సరికొండ) తలకు తీవ్ర గాయం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు డీసీఎం డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి: జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, వుదయం**



జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఆయా నోడల్ అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్, ఐఏఎస్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై, జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకులకు వివరించారు. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై సాధారణ పరిశీలకులు వివరంగా ఆరా తీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు పలు సూచనలు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అధికారులు జానకి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.బి. రామాచారి, అఖిలేష్ రెడ్డి, అరుణ, తులచ్య నాయక్, జగదీష్, కిరణ్ కుమార్, చలపతిరావు, బాల్ రాజ్, విజయలక్ష్మి , స్వప్న, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

## కాజిపల్లి నాయకులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరికలు



**జిన్నారం, వుదయం**

జిన్నారం మున్సిపాలిటీలో పార్టీలలో చేరిక పర్వాలు జోరుగా కొనసాగుతున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన నాయకగణం కార్యకర్తలు పార్టీలు మారుతున్నారు. బుధవారం జిన్నారం మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సమ్ము రాజేశ్వరి మహేందర్ కాంగ్రెస్ కండువాళ్ళు కప్పుకున్నారు. మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నీలం మధు ముదిరాజ్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాజిపల్లి గ్రామఅధ్యక్షుడు సయ్యద్ రాహుల్ ఉపాధ్యక్షులు బోయిని గోపాల్ మాజీ కోఆప్షన్ నెంబర్ వాహబ్ సీనియర్ నాయకులు రాజు చారి వేణు చారి సురేష్ హకీం నవీన్ చారి సయ్యద్ అహ్మద్ శ్రీశైలం రజనీకాంత్ అరుణ్ తదితరులు.

## గద్దే పై కొలువుదీరిన సారులమ్మ



**రామకృష్ణాపూర్,వుదయం**

ఆర్కే1ఏ గని వద్ద కార్మికుల క్షేత్రంలోని మందమర్రి డివిజన్ ఆర్కే1ఏ పాలవాగుడ్డున సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం సహకారంతో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా కోయ పూజారి దూలం కనకయ్య ఇంటి వద్ద చిలకలగుట్ట నుండి తీసుకువచ్చిన కుంకుమ భరణినిలో ఉన్న సారలమ్మను డప్పుచప్పులు మధ్య ఒగ్గు కళాకారుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా శోభాయాత్రగా సారలమ్మను గద్దెలకు తీసుకువచ్చారు. డీజే పాటలకు మహిళలు చిన్నారులు స్టెప్పు లు వేస్తూ నృత్యాలు చేశారు. అమ్మవారు గద్దెకు వస్తున్న సమయంలో మహిళలు సారలమ్మ పూన కాలతో ఊగిపోయారు. పోతురాజులు విన్యాసం చేశారు. జనరల్ మేనేజర్ శ్రీవాణి రాధాకృష్ణ దంపతులు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ సారలమ్మను దర్శించుకొని మొక్కలుచెల్లించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రమేష్ పట్టణ ఎస్సై జె శ్రీధర్ సింగరేణి అధికారులు, ఏఐటీయూసీ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, అక్బర్ అలీ, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2.390kgs గంజాయి పట్టివేత...
## ఇద్దరు అరెస్టు - ఇద్దరు నేరస్తులను రిమాండ్

**ఊర్కొండ, వుదయం**




నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. అరెస్టు వివరములు:– నాగర్కర్నూల్ జిల్లాలో మాదక ద్రవ్యాల నిరోధమునకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా SP– Dr. Sangram singh Ji patil, I.P.S ఆదేశాల మేరకు పని చేస్తుండగా, తేదీ:27.01.2026 రోజున సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఊరుకొండ పేట గ్రామ శివారులో NH 167 రోడ్డు పక్కన ఉన్న సూర్యలత స్పిన్నింగ్ మిల్ కు సమీపంలో గల చెట్ల పొదలలో ఇద్దరు వ్యక్తులు టీ ఎరుపు & నలుపు టీషర్ట్లు ధరించి ఒక బ్యాగు చేతిలో ఉండి అనుమానాస్పదముగా తిరుగున్నారు అని నమ్మదగిన సమాచారం ఊరుకొండ ఎస్సై కి రాగా, అట్టి సమాచారం అందుకున్న ఎస్.ఐ, శ్రీ.బి . నాగార్జున , సి . ఐ ఆఫ్ పోలీస్ , కల్వకుర్తి , ఉత్తర్వుల నిమిత్తం , తన సిబ్బందితో కలిసి సూర్యలత స్పిన్నింగ్ మిల్ పక్కన ఉన్న చెట్లపొదల దగ్గరికి వెళ్లగా అక్కడ ఇద్దరు వ్యక్తులు బ్యాగుతో అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకోవడానికి వెళుతుండగా పోలీసు వారిని చూచి వారు పారిపోవడానికి ప్రయత్నించగా ఉరుకొండ ఎస్సై తన సిబ్బందితో కలిసి వారిని పట్టుకుని విచారించగా వారి పేర్లు : 1) లిట్టు మాలిక్ తండ్రి కైలాస్ మాలిక్, వ: 35 సం,లు, కులం ఎస్సీ మాలిక్, వృత్తి: స్పిన్నింగ్ మిషన్ ఆపరేటర్, గ్రామం బంపూర, భద్రక్ జిల్లా ఒడిస్సా రాష్ట్రం, 2) అభిమాను@అభిమన్యు మాలిక్ తండ్రి ఉమా కాంత్ మాలిక్, వ: 32 సం,లు, కులం ఎస్సీ మాలిక్,స్పిన్నింగ్ మిషన్ ఆపరేటర్, గ్రామం గర్మతి, భద్రక్ జిల్లా ఒడిస్సా రాష్ట్రం అని, లిట్టు మాలిక్ 12 సం,,ల నుండి, అభిమాను మాలిక్ రెండు స,,ల నుండి ఊరుకొండ పేట గ్రామ శివారులో ఉన్న సూర్యలత స్పిన్నింగ్ మిల్ లో ఇద్దరు కూడా స్పిన్నింగ్ మిషన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారని, వాళ్ల రాష్ట్రంలో గంజాయి తక్కువ రేటుకు దొరుకుతుందని, ఇక్కడ గంజాయి కి ఎక్కువ డిమాండ్ ఉందని, ఎలాగైనా గంజాయి తీసుకొచ్చి ఇక్కడ అమ్ముకొని లాభాలు సంపాదించుకోవాలన్న ఉద్దేశంతోనే వాళ్ళిద్దరూ కలిసి మాట్లాడుకున్నారు. ఈనెల 15వ తేదీన అభిమాను మాలిక్ తన సొంత గ్రామానికి పోతుండగా లిట్టు మాలిక్ అతనికి 20 వేల రూ,, ఇచ్చి గంజాయి కొనుక్కొని రమ్మన్నాడు. దానికి అభిమాను మాలిక్ తేదీ: 23.01.2026 రోజున తెడీ బజార్, కంపాడా గ్రామం నందు చాచా అనే వ్యక్తి దగ్గర గంజాయిని కొనుక్కొని ఎవరికీ అనుమానం రాకుండా బస్సులో హైదరాబాద్ కి వచ్చి అక్కడనుండి స్పిన్నింగ్ మిల్ దగ్గరికి చేరుకున్నాక లిట్టుకు ఫోన్ చేయడంతో వారిద్దరూ కలిసి మిల్లు పరిసరాలలో ఉన్న చెట్ల పొదల్లో గంజాయి బ్యాగును దాచిపెట్టి సమయం దొరికినప్పుడల్లా గంజాయి అవసరమైన వారికి ఎక్కువ లాభాలకు అమ్ముకునేవారు. అదేవిదముగా తేదీ: 27.01.2026 రోజున కూడా సాయంత్రం టైంలో ఎవరైనా వస్తే గంజాయి అమ్ముకుందామని బయటికి వచ్చినారు, అదే సమయంలో పోలీసు వారు, వారిని పట్టుకోవడం జరిగింది. ఆ తర్వాత విచారణలో వారి దగ్గర సుమారు రెండున్నర కిలోల (2.390 KGs) మొగ్గలు పువ్వులతో కూడుకున్న గంజాయి లభించిందని దాని విలువ 58,850 రూపాయలు ఉండును, మరియు వారి నుండి రెండు సెల్ ఫోన్ లు స్వాదీన పరుచుకొని ఈ రోజు B. నాగార్జున, CIP– Kalwakurthy రిమాండ్ కి ఇద్దరు నేరస్తులను తరలించడం జరిగింది. ఇట్టి రైడ్ లో ప్రతిభ కనపరిచిన 1. పి. కృష్ణదేవ , SIP, ఉర్కొండ , 2. హర్ష , పి. సి, 3. తిరుపతయ్య , పి. సి ,4. వెంకన్న , పి. సి లను. SP ఐన Sri. Dr. Sangram singh Ji patil, IPS., అభినందించారు.


## మున్సిపల్ నామినేషన్లకు శ్రీకారం



**కల్వకుర్తి, వుదయం**

ఎన్నో రోజులుగా మున్సిపల్ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహుల కోరిక తీరింది ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది కల్వకుర్తి పురపాలక లో 22 వార్డుల కు గాను మొదటిరోజు బుధవారం 14 నామినేషన్లు అభ్యర్థులు వేసినట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు బిజెపి5, కాంగ్రెస్ 7, స్వతంత్ర అభ్యర్థులు 2 నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

## గద్వాల మున్సిపాలిటీలో తొలి నామినేషన్




**గద్వాల, వుదయం**

గద్వాల మున్సిపాలిటీలోని 28వ వార్డులో తొలి నామినేషన్ దాఖలైంది. ★కాంగ్రెస్ పార్టీ★కి చెందిన అభ్యర్థి కంసాలి శేఖర్ బుధవారం అధికారికంగా తన నామినేషన్‌ను సమర్పించారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన వేళ తొలి నామినేషన్ కావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. ప్రజాసేవ, అభివృద్ధి కార్యక్రమాలే తమ ప్రధాన అజెండా అని అభ్యర్థి పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభంతో గద్వాల మున్సిపాలిటీ పరిధిలో రాజకీయ ఉత్కంఠ క్రమంగా పెరుగుతోంది.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సర్పంచ్ సోనీ నరసింహ

**ఊరుకొండ న్యూస్, వుదయం**




పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గ్రామ సర్పంచ్ సోనీ నరసింహ అన్నారు. బుధవారం మండలంలోని జగబోయినపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు ఆహ్వానం కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ రషీద అంగన్వాడీ టీచర్ సంతోషాలు గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందుతుందని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని కోరారు.

గర్భిణీలు ప్రసవించిన అనంతరం బిడ్డకు తల్లిపాలు తాగించడంతో జీవితానికి సరిపడా ఆరోగ్యాన్ని అందించిన వారమవుతమనీ వారు సూచించారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు పండ్లు పప్పు పాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలోని మనుషులు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారు, పట్టణాల్లో, పల్లెలో అని తేడా లేకుండా అవగాహన లోపంతో మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బు లాంటి అనారోగ్యాలకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. మనం తీసుకుని ఆహారంలో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తో కూడిన పరిపూర్ణ ఆహారంతో రోగాలు దూరం అవుతాయని కూరగాయలు, పండ్లు, పప్పు దినుసులు, గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలువలు, జీడిపప్పు, బాదం పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యమని వారు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్ వార్డు సభ్యురాలు భవాని, ఉపాధ్యాయుడు రవి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ తెలుగు విద్యార్థులకు ఘనంగా స్వాగత సమావేశం

**కామారెడ్డి, వుదయం:**




ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ (ఎ) కళాశాల, కామారెడ్డి తెలుగు విభాగంలో బుధవారం ఎం. ఏ. తెలుగు రెండవ సంవత్సరం విద్యార్థులు, ఎం. ఏ. తెలుగు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 'స్వాగత సమావేశం' ఘనంగా నిర్వాహించారు. ఈ సమావేశానికి ముఖ్య అథితులుగా హాజరైన కళాశాల ప్రినిపాల్ డా.కె.విజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగి, ఈ కాలేజీలో చదువుకొని గొప్ప గొప్ప స్థాయిల్లో ఎదిగినటువంటి వారు ఉన్నారు. అలాంటి కాలేజిలో 'మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్' అభ్యసిస్తున్న మీరు భవిష్యత్తులో అన్నీ అంశాలపై అవగాహన పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అభిలషించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. కిష్టయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం తెలుగు భాషను ఎం. ఏ. స్థాయిలో చదువుకుంటున్న విద్యార్థులు భాషను కాపాడుకొని ముందు తరాలకు అందించాలని ఆకాంక్షించారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. పి. విశ్వప్రసాదు మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసి వారికి సంతోషంగా స్వాగతాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలుపుతూనే అధ్యాపకులు కోరుకున్నట్టు కళాశాలకు మంచిపేరు తీసుకొచ్చేలా అందిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ జయప్రకాశ్, హిందీ శాఖ అధ్యక్షులు డా. జి. శ్రీనివాసరావు, తెలుగు శాఖ అధ్యాపకులు కె.రవి కుమార్, జి. మల్లేష్, ఎన్.ఆంజనేయులు, బి. మహేష్, డా. బాలాజీ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రాజ్యశ్యామల మహాయాగం

**సంగారెడ్డి వు దయం**



సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల శ్రీ దత్తగిరి ఆశ్రమంలో నిర్వహించిన శ్రీ రాజ్యశ్యామల దేవి నవరాత్రి మహాయాగం బుధవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ముగిసింది.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వీరశైవ జిల్లా సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు, సమాజ సభ్యులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.అలాగే ఈ మహాయాగానికి దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, మహా మండలి మండలేశ్వర్ డాక్టర్ సిద్ధగిరి మహారాజ్ హాజరై భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆశ్రమ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడగా, భజనలు, హోమాలు, ప్రత్యేక ఆరతులతో కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.